# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ | పేజీలు : 8 | సంపుటి : 13 | - సంచిక 179 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సోమవారం 11- 11 - 2024 | వెల-2


**విశాఖలో పోలీసుల స్పెషల్ డ్రైవ్.. 80 బైక్ సైలెన్సర్ల ధ్వంసం**








# పదవుల రేసు ఊరిస్తున్న ఆశలు!

-మిగతా2లో

పార్టీ గొంతై వినిపించామ్. ఐదేళ్లు అపోజిషన్‌లో పోరాడాం. చివరకు పొత్తులు వస్తే సీటు త్యాగం చేశాం. అయినా ఇప్పటివరకు ఓ పోస్ట్ ఇవ్వడం లేదు. అన్నా మీకెప్పుడు పదవి వస్తుందంటూ క్యాడర్ మ్యూజిక్ వాయిస్తుంది సార్ అంటూ..పదవుల కోసం ఎదురు చూస్తున్నారట నేతలు. కూటమి పార్టీల్లో చాలామంది లీడర్లు పదవుల కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. టీడీపీ లీడర్లు అయితే బాస్ ఎప్పుడు కనికరిస్తారోనని మధన పడుతున్నారట. రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ అయిపోయింది. పోస్టులు ఈన్నీ ఫిలప్ అయిపోయాయి. ఇక అదృష్టం ఎప్పుడు తమ తలుపు తడుతుందోనని ఊహల్లో తేలియాడిపోతున్నారట. నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నదెవరు.? ఎమ్మెల్సీ కోసమే పట్టుబడుతున్న లీడర్లు ఎవరు.?



## విజయకాంక్షతో..

# లక్ష్యం వైపు అడుగులేయాలి..!

**యువతకు పిలుపునిచ్చిన జేసీ అదితి సింగ్**

**రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నన్ పునీత్ తో కలిసి..**

**అగ్నివీర్ అర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం**

కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 10 : పల్లె వెలుగు న్యూస్

ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి హాజరయిన అభర్థులు.. విజయ కాంక్షతో.. ఆత్మవిశ్వాసంతో.. లక్ష్య సాధన దిశగా అడుగులేయాలని.. జేసీ అదితి సింగ్ పిలుపునిచ్చారు.

కడప జిల్లా కేంద్రంలోని జిల్లా స్పోరర్ట్స్ అథారిటీ స్టేడియంలో.. ఆదివారం వేకువజామున 3 గంటలకు ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ ఎంపికలు.. రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నన్ పునీత్ అధ్యక్షతన ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి జేసీ అదితి సింగ్ ముఖ్య అతిథిగా హాజరై.. మొదటి దశ పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీకి హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి జేసీ మాట్లాడుతూ.. అగ్నిపథ్ పథకంలో భాగంగా అగ్నివీర్ ఆర్మీలో జాయిన్ అయ్యేందుకు జరిగే ఎంపికకు ఇప్పటికే వ్రాత పరీక్ష పూర్తయి అందులో ఉత్తీర్ణత సాధించి.. ఫిజికల్ టెస్టులకు హాజరై కడపకు వచ్చిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలుపుకుంటున్నాం అన్నారు.

-మిగతా2లో

## బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

మహారాష్ట్ర చీఫ్ బ్యూరో నవంబర్ 10 : పల్లె వెలుగు న్యూస్

- నవంబరు 20న మహారాష్ట్రలో ఎన్నికలు
- హామీలతో హోరెత్తిస్తున్న ప్రధాన పార్టీలు
- వృద్ధుల పెన్షన్ రూ.2,100కి పెంచుతామని బీజేపీ హామీ
- యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అమిత్ షా వెల్లడి
- రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు

2లో



## గల్ఫ్ బాధితుల జీవితాల్లో వెలుగులు నింపిన మంత్రి

- ఎడారి కష్టాల నుంచి విముక్తి కల్పించిన యువనేత
- గోడు వినగానే ఎన్ఆర్ఐ టీడీపీని అప్రమత్తం చేసిన మంత్రి
- జీవితాంతం రుణ పడి ఉంటామంటున్న బాధితులు

2లో



## అడవుల రక్షణకు అటవీశాఖ అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నాం: పవన్ కల్యాణ్

గుంటూరు పల్లె వెలుగు న్యూస్

- గుంటూరులో అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పర్యటన
- అరణ్య భవన్ లో అమరుల సంస్మరణ సభకు హాజరు
- అమరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోరాదని వెల్లడి

2లో




## అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధుల వినియోగంపై ప్రభుత్వం ఉత్తర్వులు

- ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్ల సాయం
- ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ద్వారా సర్దుబాటు
- సీఆర్డీయే ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం
- మరో రూ.6,750 కోట్ల మేర నిధులు వచ్చే అవకాశం

అమరావతి బ్యూరో నవంబర్ 10 : పల్లె వెలుగు న్యూస్



**ఇంతకీ ఛాంపియన్స్ ట్రోఫీ ఉన్నట్లా లేనట్లా..?**

### పోలీస్ ఉన్నతాధికారులతో

# హోంమంత్రి అనిత సమీక్ష

-మిగతా2లో




- మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించవద్దని ఆదేశం
- గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- ఇటీవల 25వేల కేజీల గంజాయిని పట్టుకున్న పోలీసులను ప్రశంసించిన హోంమంత్రి

## పాలమూరు బిడ్డనై ఉండి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు నన్ను క్షమించరు: రేవంత్ రెడ్డి

- సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- మహబూబ్ నగర్ జిల్లాలోని కురుమూర్తి స్వామి ఆలయ సందర్శన
- స్వామివారికి ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వివరాలు 2లో



## విజయకాంక్షతో... లక్ష్యం వైపు అడుగులేయాలి..!



ర్యాలీలో పాల్గొనే వారు విజయ కాంక్షతో కృత నిశ్చయంతో.. ముందడుగు వేయాలన్నారు. ఆర్మీ అధికారుల పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా నిర్వహించే ఈ ఎంపికలో.. అభ్యర్థులు విజయం సాధించి.. దేశానికి భద్రతనిచ్చే గొప్ప యువశక్తిగా, భారత సైన్యంలో మీరు ఒక్కరుగా నిలవాలని.. ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఇర్విన్, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ రాకేష్ చంద్ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

మహారాష్ట్ర లో ఎన్నికల కుంపటి బాగా రగులుకుంది. ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల హామీలతో హోరెత్తిస్తున్నాయి. తాజాగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్ర ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేశారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో మేనిఫెస్టోను ఆవిష్కరించారు.

ఈ సభలో కేంద్రమంత్రి పియూష్ గోయల్ , మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, ముంబయి బీజేపీ అధ్యక్షుడు ఆశిష్ షేలార్ తదితరులు పాల్గొన్నారు.

కాగా, ఈ మేనిఫెస్టోలో... మహారాష్ట్రలో వృద్ధుల పెన్షన్ ను రూ.2,100కు పెంచుతామని తెలిపారు. మహారాష్ట్రలో యువతకు 25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో స్కిల్ సెన్సస్ చేపడతామని అమిత్ షా వెల్లడించారు. మహిళల లఖ్ పతి దీదీ పథకాన్ని మరింత విస్తరిస్తామని చెప్పారు.

ఎరువులపై రైతులు చెల్లించే జీఎస్టీని తిరిగి ఇచ్చేస్తామని, తద్వారా ఆర్థికభారం తగ్గిస్తామని వివరించారు. మహారాష్ట్రలో పరిశ్రమల అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకుంటామని అమిత్ షా వివరించారు.

మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు, నవంబరు 20న ఒకే విడతలో ఎన్నికలు జరపనున్నారు. నవంబరు 23న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## గల్ఫ్ బాధితుల జీవితాల్లో వెలుగులు నింపిన మంత్రి

రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి అధికారంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ నేటి యువతకు రోల్ మోడల్గా నిలుస్తున్నారు మంత్రి నారా లోకేశ్. సమస్య ఏదైనా తన వద్దకు వచ్చిన వెంటనే స్పందించడం, పరిష్కారం అయ్యే వరకూ వెంటపడటం ఆయన నిబద్ధతకు అద్దం పడుతోంది. చాలీచాలని ఆదాయంతో బతుకు భారంగా మారిన కొందరు సగటు జీవులు కష్టాల కడలి నుంచి గట్టేందుకు ఎడారి దేశాలకు వెళ్లి ఏజంట్ల చేతిలో మోసపోగా, నేనున్నానంటూ వారికి ఆపన్నహస్తం హస్తం అందిస్తున్నారు లోకేశ్. ఏజంట్ల మోసానికి గురై గల్ఫ్లో చిక్కుకున్న దాదాపు 20మందిని స్వస్థలాలకు రప్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు.

తాము ఇబ్బందుల్లో ఉన్నామని వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా మెసేజ్ అందిన వెంటనే లోకేశ్ మెరుపువేగంతో స్పందించారు. ప్రభుత్వ పరంగానే గాక తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పనిచేసే ఎన్ఆర్ఐ టీడీపీ బృందాలను రంగంలోకి దించి ఎడారి కష్టాల నుంచి గట్టెక్కించారు. అక్కడ తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితులను తలచుకుంటున్న బాధితులు ముగిసి పోయిందనుకున్న తమ జీవితాలకు మంత్రి లోకేశ్ ప్రాణం పోశారని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నారు. ప్రజాసేవ చేయాలంటే కేవలం అధికారం మాత్రమే ఉంటే సరిపోదని, ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే మంచి మనసు కూడా ఉండాలని లోకేశ్ నిరూపించారు.

## అడవుల రక్షణకు అటవీశాఖ అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నాం: పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ నేడు గుంటూరు లో పర్యటించారు. గుంటూరు అరణ్య భవన్ లో జరిగిన అటవీశాఖ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, అటవీ అమరులకు స్తూపాలు నిర్మించి నివాళులు అర్పిద్దామని పిలుపునిచ్చారు. విధినిర్వహణలో 23 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. వారిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది ఉన్నారని తెలిపారు.

అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. అటవీ శాఖల బ్లాక్ లకు అమరుల పేర్లు పెట్టాలని పవన్ కల్యాణ్ సూచించారు. అటవీ శాఖకు సంపూర్ణ మద్దతు అందిస్తామని చెప్పారు. తాను అటవీశాఖ తీసుకోవడానికి... అమరవీరుడు పందిళ్లపల్లి శ్రీనివాస్ స్ఫూర్తి అని వెల్లడించారు.

అటవీశాఖ కోసం రూ.5 కోట్ల విరాళం సేకరించి ఇస్తానని పేర్కొన్నారు. స్మగ్లర్ల నుంచి అడవుల రక్షణకు ఎలాంటి సహాయ సహకారాలనైనా అందిస్తామని తెలిపారు. అడవుల రక్షణకు అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని చెప్పారు. అటవీశాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని అన్నారు.

ఈ సందర్భంగా పవన్ పలు రాజకీయ వ్యాఖ్యలు కూడా చేశారు. “మాది మంచి ప్రభుత్వమే కానీ, మెతక ప్రభుత్వం కాదు. ఐపీఎస్ అధికారులను బెదిరించాలని చూస్తే సుమోటోగా కేసులు పెడతాం. అధికారుల మీద చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోం. గతంలో అధికారులను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారు.

మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. వైఎస్ షర్మిల అడిగితే భద్రత కల్పిస్తాం. గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం” అని పవన్ కల్యాణ్ వివరించారు.

# పదవులరేసు..ఊరిస్తున్న ఆశలు

-మొదటి పేజి తరువాయి

**కొందరు నేతలకు మాత్రం పదవుల రేసులో వెయిటింగ్ తప్పడం లేదట..**

ప్రభుత్వం వచ్చింది హ్యాపీగా ఫీల్ అయ్యామ్. టంపింగ్ మెజార్టీతో గెలిచాం..జోష్ మీదున్నాం. కానీ మాకు పదవేది సార్. ఇన్నాళ్లు పార్టీ కోసం కష్టపడ్డాం. మీడియాలో గొంతు చించుకుని అరిచాం. సీటు ఇవ్వలేమంటే అర్థం చేసుకున్నామ్. మాకెప్పుడు సార్ పదవి యోగం దక్కేది అంటూ..ఏపీలో టీడీపీ నేతలు వేయి కళ్లలతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రెండు విడతల్లో పెద్ద సంఖ్యలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేపట్టింది కూటమి సర్కార్. ఇందులో టీడీపీ నేతలకు పెద్ద సంఖ్యలోనే పదవులు వచ్చాయి. అయితే ఇంకా కొందరు నేతలకు మాత్రం పదవుల రేసులో వెయిటింగ్ తప్పడం లేదట.

టీడీపీ అధినేతకు వడపోత కష్టంగా మారిందట..

రెండో లిస్ట్లో తమ పేరు ఉంటుందని చాలామంది నేతలు భావించారు. కానీ టీడీపీ అంటే టక్కున గుర్తొచ్చే నేతల పేర్లు రెండో జాబితా నామినేటెడ్ పోస్టుల లిస్ట్లో కనిపించలేదు. బుద్దా వెంకన్న, జలీల్ ఖాన్, పరిటాల శ్రీరామ్, ఏవీ సుబ్బారెడ్డి, పట్టాభి ఇలా చాలామంది నేతలు నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. అయితే సెకండ్ లిస్ట్లో తమ పేరు లేకపోవడంతో నిరాశ చెందారట. ఇప్పటివరకు భర్తీ అయిన వాటిలో లోకల్ డెవలప్మెంట్ అథారిటీలు, చిన్న చిన్న కార్పొరేషన్ పదవులే ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా పెద్ద పోస్టులు ఖాళీగా ఉన్నాయని..కాకపోతే..చాలామంది నేతలు ఎమ్మెల్సీ పదవి ఆశిస్తుండటంతో..ఎవరికి ఏ పోస్ట్ ఇచ్చి సంతృప్తి పరచాలో అధిష్టానానికి అంతుచిక్కడం లేదంటున్నారు. సీట్లు త్యాగం చేసిన నేతలు కొందరు అయితే.. పార్టీ కోసం గత ఐదేళ్లు తీవ్రంగా కష్టపడిన లీడర్లు ఇంకొందరు ఉండటంతో..టీడీపీ అధినేతకు వడపోత కష్టంగా మారిందట.

ఎమ్మెల్సీ పదవి అయితేనే తీసుకుంటామంటున్నారట%ా

మాజీమంత్రి దేవినేని ఉమాతో పాటు..కాపు నేత వంగవీటి రాధా ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక పవన్ కల్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన పిఠాపురం టీడీపీ ఇంచార్జ్ వర్మ కూడా ఎమ్మెల్సీ బెర్త్ కోసమే పట్టుబడుతున్నారట. బుద్దా వెంకన్నకు నామినేటెడ్ పోస్ట్ ఇచ్చేందుకు పార్టీ రెడీగా ఉన్నా..ఆయన మండలికి వెళ్లాలని మంకు పట్టుతో ఉన్నట్లు టాక్. ఇక మహాసేన రాజేశ్, మంతెన సత్యనారాయణ, బీద రవిచంద్ర, బీటెక్ రవి, ప్రభాకర్ చౌదరి ఇలా ఇంకో నలుగురైదుగురు నేతలు ఎమ్మెల్సీ పదవి అయితేనే తీసుకుంటామంటున్నారట.

భవిష్యత్లో ఇంకా అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇవ్వాలని ప్లాన్..

నామినేటెడ్ పోస్ట్ ఇస్తామంటే ఎమ్మెల్సీ కావాలంటారు. అంతమందికి ఎమ్మెల్సీలు ఎలా ఇవ్వగలుగుతాం అంటూ..నేతల తీరుపై చంద్రబాబు కాస్త అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే సెకండ్ లిస్ట్లో చెప్పుకోదగ్గ నేతల పేర్లు లేనట్లు చెబుతున్నారు. నామినేటెడ్, ఎమ్మెల్సీ పదవుల రేసును తేల్చలేకే ఇన్నాళ్లు.. ఛైర్మన్ పదవుల భర్తీ ఆలస్యం అయిందని అంటున్నారు. త్వరలోనే ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్న నేతలతో మాట్లాడి వ్యవహారం కొలిక్కి తేవాలని బాబు భావిస్తున్నారట. మంచి నామినేటెడ్ పోస్ట్ ఇచ్చి సంతృప్తి పరచాలని..భవిష్యత్లో ఇంకా అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారట. ఇక నామినేటెడ్ పోస్ట్లు తీసుకోనంటున్న నేతలకు కూడా సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారట. అందరికీ ఎమ్మెల్సీలు ఇవ్వడం కుదరదని..మీ రాజకీయ భవిష్యత్కు నాది భరోసా అంటూ బాబు సర్దిచెప్పబోతున్నట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అలా ఎమ్మెల్సీ పదవులపై నేతలకు క్లారిటీ ఇచ్చిన తర్వాత..ఇక పూర్తిస్థాయిలో నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపడతారని తెలుస్తోంది.

## అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధుల వినియోగంపై ప్రభుత్వం ఉత్తర్వులు

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్ల నిధులు కేటాయించడం తెలిసిందే. ఈ నిధులను ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ద్వారా అందించేలా సర్దుబాటు చేసింది. ఈ నేపథ్యంలో, ఈ రూ.15 వేల కోట్ల నిధుల వినియోగానికి సంబంధించి ఏపీలోని కూటమి ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

అమరావతి అభివృద్ధి కోసం ప్రణాళికలు అమలు చేయాలని, ముఖ్యంగా, రోడ్లు, జలవనరులకు సంబంధించిన ప్రాజెక్టులు ఈ నిధులతో చేపట్టాలంటూ ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో సీఆర్డీయేకి దిశానిర్దేశం చేసింది. అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు, పర్యావరణ హిత నిర్మాణాలు, మెరుగైన ఉపాధి అవకాశాల కోసం ఈ నిధులు వినియోగించాలని ప్రభుత్వం సూచించింది.

ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి నిధులు అందుకునేందుకు సీఆర్డీయే కమిషనర్ కు అధికారాలు కల్పిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ఏపీ మున్సిపల్ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.అనంతరాము పేరిట ఉత్తర్వులు జారీ అయ్యాయి.

కాగా, అమరావతి అభివృద్ధికి సీఆర్డీయే పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదం తెలిపింది. ఇక, ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు కూడా ఈ ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపితే... అమరావతి నిర్మాణానికి మరో రూ.6,750 కోట్ల మేర నిధులు వచ్చే అవకాశం ఉంది.

## పోలీస్ ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష

మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని హోంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో హోంమంత్రి అనిత అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ అదృశ్య కేసులలో గాలింపు చర్యలపై వేగం పెంచి ఎటువంటి అఘాయిత్యం జరగముందే పట్టుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. ఇలాంటి కేసులలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లు, కోర్టుల ద్వారా బాధితులకు త్వరగా న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఛార్జీషీట్లు వేయడం, నిందితుల అరెస్ట్ లలో జాప్యం లేకుండా చేసి నేరాలను నియంత్రించడంపై శ్రద్ధ వహించాలన్నారు. ఇకపై చిన్నారులు, మహిళలకు సంబంధించిన సున్నితమైన కేసులలో ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవల యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ బృందం అక్రమంగా రవాణా చేస్తున్న 25,251 కేజీల గంజాయిని పట్టుకోవడాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి ప్రశంసించారు. ఈ కేసులో 373 వాహనాలను స్వాధీనపరచుకోవడం, 2,237 మంది నిందితులను గుర్తించడంలో కృషిని మెచ్చుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. సోషల్ మీడియాలో ఉన్మాదుల్లా వ్యవహరించే వారికి సందేశమిచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. సోషల్ మీడియా వేదికగా పేట్రేగిపోతున్న చీడపురుగుల్లా వ్యవహరించే వారికి బుద్ధిచెప్పేలా కూటమి ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం దిశగా చిత్తశుద్ధితో ముందుకెళు తోందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా పని చేయడంలో పోలీసులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని హోంమంత్రి వెల్లడించారు. అన్ని జిల్లాలలో సీసీ కెమెరాలకు సంబంధించి డ్రైవ్ చేపట్టాలన్నారు. హోంమంత్రి ఆదేశాల ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో వ్యవహరించనున్నట్లు డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. ఈ సమావేశంలో ఇంటెలిజెన్స్ ఏడీజీ లడ్డా, సీఐడీ ఏడీజీ రవిశంకర్, యాంటీ నార్కోటిక్ చీఫ్ ఆకే రవికృష్ణ, లా అండ్ ఆర్డర్ ఐజీ శ్రీకాంత్ సహా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

## పాలమూరు బిడ్డనై ఉండి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు నన్ను క్షమించరు: రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. చిన్న చింతకుంట మండలం అమ్మాపురంలోని కురుమూర్తి స్వామి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి కురుమూర్తి స్వామి ఆలయ ఘాట్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ పనుల వ్యయం రూ.110 కోట్లు.

ఇక సొంత జిల్లాకు వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. పాలమూరుకు గతంలో అన్యాయం జరిగిందని అన్నారు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎం అయ్యారని, కానీ కేసీఆర్ హయాంలో పాలమూరుకు పరిశ్రమలు రాలేదు, ప్రాజెక్టులూ రాలేదని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అని, పాలమూరును సర్వతోముఖాభివృద్ధి చేస్తామని చెప్పారు. పాలమూరు బిడ్డనై ఉండి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు తనను క్షమించరని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు రుణం తీర్చుకుంటానని... మక్తల్, నారాయణపేట్, కొడంగల్ కు కృష్ణా జలాలు తీసుకువస్తామని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధిపై ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేలా చేస్తామని తెలిపారు. గ్రామగ్రామాలకు, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత నాది అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీటీ రోడ్ల నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని అన్నారు.

# ఇంతకీ ఛాంపియన్స్ ట్రోఫీ ఉన్నట్లా లేనట్లా..?

**మ్యాచ్ లు తమ దేశంలోనే నిర్వహిస్తామని పాక్ పట్టు**

**ఆ దేశానికి వెళ్లేది లేదని ఇప్పటికే తేల్చిచెప్పిన భారత్**

**ఏకంగా ట్రోఫీని రద్దు చేసే అవకాశం ఉందంటున్న ఐసీసీ వర్గాలు**



వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ ట్రోఫీకి సంబంధించిన మ్యాచ్ లన్నీ తమ దేశంలోనే జరగాలని, తామే నిర్వహిస్తామని పాక్ బోర్డ్ పట్టుబడుతోంది. అయితే, ట్రోఫీ కోసం పాకిస్థాన్ వెళ్లేదిలేదని భారత్ ఇప్పటికే తేల్చిచెప్పింది. దీంతో భారత జట్టు ఆడే మ్యాచ్ లను యూఏఈలో నిర్వహించాలని ఐసీసీ తొలుత భావించింది. దీనికి పాక్ బోర్డ్ అంగీకరించకపోవడంతో ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ ల షెడ్యూల్ ఇప్పటికీ ఖరారు కాలేదు. ఈ సందిగ్ధం నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీని రద్దు చేయాలని ఐసీసీ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

వచ్చే ఏడాది ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 మధ్య ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణకు ముసాయిదా షెడ్యూల్ను ఇప్పటికే ఐసీసీకి పీసీబీ అందజేసింది. దీనిప్రకారం చూస్తే.. ట్రోఫీ నిర్వహణకు ఎక్కువ సమయంలేదు. ఇప్పటికే వంద రోజుల కౌంట్ డౌన్ ప్రారంభం కావాల్సింది. ‘ట్రోఫీ షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఆతిథ్య దేశం పాకిస్థాన్ తోపాటు ఈ టోర్నీలో పాల్గొనే జట్లతో సంప్రదింపులు జరుపుతున్నాం. షెడ్యూల్ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలపై చర్చిస్తున్నాం. షెడ్యూలింగ్ కుదరకుంటే టోర్నీని రద్దు చేయడమా లేక వాయిదా వేయడమా అనేది నిర్ణయిస్తాం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువరిస్తాం’ అని ఐసీసీ వర్గాలు తెలిపాయి.

## అసెంబ్లీ కి నేను రాను..పిల్లాడిలా మారం చేస్తున్న జగన్

అంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు రేపు అంటే సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ సమావేశాలకు హాజరు కావడం లేదని వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించడం లేదు కనుక ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు తాము రాకున్నా.. తన నివాసంలోని మీడియా పాయింట్ నుంచి ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తామని వైఎస్ జగన్ ప్రకటించారు.

అంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు రేపు అంటే సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ సమావేశాలకు హాజరు కావడం లేదని వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా కల్పించడం లేదు కనుక ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు తాము రాకున్నా.. తన నివాసంలోని మీడియా పాయింట్ నుంచి ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తామని వైఎస్ జగన్ ప్రకటించారు.



# ప్రజాసమస్యలపై నవంబర్ 14న తహసీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా - సిపిఎం.



**బేతంచెర్ల నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్**

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఎం తలపెట్టిన ప్రజా పోరు కార్యక్రమంలో భాగస్వామ్యం కావడంతోపాటు నవంబర్ 14 న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, పట్టణ కార్యదర్శి వైబి.వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి ఎం.మధు శేఖర్ ఉపిలుపు నిచ్చారు..సిపిఎం పార్టీ ప్రజాపోరుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 130 రోజులు పూర్తయిందన్నారు రాష్ట్రంలో ఎక్కడి సమస్యలు అక్కడే అన్న రీతిలో ఉన్నాయన్నారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి తాకుతున్నా,పాలకులకు పట్టడం లేదన్నారు. దీనికి తోడు 6072 కోట్ల రూపాయల విద్యుత్ బారాన్ని ప్రజలపై వేసే ప్రయత్నం చేస్తోందన్నారు. అలాగే ముందస్తుగా బిల్లు చెల్లించి విద్యుత్తును కొనే స్మార్ట్ మీటర్లను, ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఇళ్లకు బిగిస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉచిత ఇసుక మాటే గాని, బంగారం కంటే విలువైనదిగా ఇసుక మారిందన్నారు. పనులు లేక,దీనికి తోడు ఉపాధి పనులుకల్పించక పోవడంతో కుటుంబాలకు కుటుంబాలు ఖాళీ చేసి వలసలు వెళుతున్నారన్నారు.తాగు,సాగునీరు, ఉపాధి, మౌలిక వసతులుకల్పించలేక పోయిందన్నారు.సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని కోరుతూ నవంబర్ 13 దాకా,బేతంచెర్ల మండలం లోని అన్ని గ్రామాలలో, పట్టణంలో



ప్రచారం నిర్వహించి, నవంబర్ 14 న ప్రజలతో కలిసి,పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం దగ్గర నిర్వహించు ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కమిటీల నాయకులు ఎస్.కే. భాష, గుల్జార్ బి, రామాంజనేయులు, జె శ్రీనివాసులు,కె.రామకృష్ణ, రాజబాబు, రామచంద్రుడు, వెంకట్ రాముడు, స్వామి నాయుడు, రమణారెడ్డి, గోరంట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** నవంబర్ 11 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.**

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని నిరసన



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** ):పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ ఏడు ప్రకారం 104 డ్రైవర్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు చెల్లించాలని పిహెచ్సి ల ద్వారా 104 సేవలను నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆప్కాస్ లో విలీనం చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ లో ఇంతవరకు మోసం చేసిన పిఎఫ్ సొమ్మును అరబిందో ఫార్మా యాజమాన్యం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరుతూ 104 ఉద్యోగులు నంద్యాల పట్టణంలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా నిరసన దీక్ష చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ప్రారంభించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో 104 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, అధ్యక్షులు జగదీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ భాష, కోశాధికారి మహేష్ లతోపాటు 104 ఉద్యోగులు మరో 70 మందికి పైగా పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవ చేస్తూ 104 ఎంఎంయు ఎంప్లాయస్ యూనియన్ గా గత 16 సంవత్సరాలనుండి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నామని,కోవిడ్ సమయం లోను అదేవిదంగా ఎన్నో భయంకరమైన తుఫాను సమయం లోను ఇటీవల విజయవాడ మునిగి పోయిన సందర్భము లోను ఇలా అనేక ఎమర్జెన్సీ సమయాలల్లో కూడా ఎక్కడా విశ్రామించకుండా పనిచేస్తూ ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకొని వస్తూ ఉద్యోగులు గా వ్యవస్థ గా నష్టపోతూ వున్నామని,గతం లో మేము %+.ా చీశీ% :3 మరియు 151 జి. ఓ లు ప్రకారం ఔట్ సోర్సింగ్ విధానం లో పనిచేస్తున్న మమ్ములను గత ప్రభుత్వం 2020 జులై 1 నుండి అరబిందో ఫార్మా ఫౌండేషన్ అనే సర్వీస్ ప్రొవైడర్ కి ఇచ్చి మరల మమ్ములను ప్రైవేట్ కి అప్పగించి త్వరలో ఏపీసీవోస్ లో మిమ్మల్ని విలీనం చేస్తాము అని హామీ ఇచ్చి మాకు తీవ్రమైన అన్యాయం చేసింది. మంచి ప్రజాదరణ తో మేము తెచ్చుకున్న కూటమి ప్రభుత్వంలో అయినా మా సమస్యలు పరిస్కారం చూపించాలి అని కోరుకుంటున్నామని, ఇప్పటికే మా సమస్యలు మీద అనేకమైన నిరసన కార్యక్రమాలు ద్వారా మా సమస్యలు ప్రభుత్వము దృష్టికి



తీసుకొని వస్తున్నాము. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా సర్వీస్ లను నిలుపుదల చేయకుండా ఆదివారం నాడు అన్నీ జిల్లా కేంద్రాలు లోను ధర్నా నిర్వహిస్తున్నాము. ఇప్పటికే జీతాలు సరిగ్గా అందక అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకోస్తున్నాము. ప్రభుత్వము నిర్వహించే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కన్నా తక్కవ జీతాలు తీసుకుంటూ డ్రైవర్ మరియు డి.ఇ.ఒ గా పనిచేస్తూ ప్రజలకు సేవా చేస్తు మేము ఆర్థికంగా చాలా నష్టపోతున్నాము.కూటమి ప్రభుత్వం మా బాధ ను అర్థం చేసుకుని నిత్యావసరరాలు ధరలు దృష్టిలో ఉంచుకొని జి.ఓ నెంబర్ 7 ప్రకారం మాకు వేతనాలు ఇప్పించాలి అని కోరుకుంటూ వున్నాము. మా సమస్యలు పరిష్కారం కానీ యెడల తరువాత రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని తెలియచేస్తున్నాము.

# మైనార్టీ లకు చెందిన షాపులపై అధికార పార్టీ అధికారులు దాడులుఆపాలి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో మైనార్టీలకు చెందిన షాపులపై చిన్నచిన్న కారణాలు చూపి మున్సిపల్ అధికారులు అధికార పార్టీ అండదండలతో దాడులు చేయడము సరైన పద్ధతి కాదని వెంటనే ఆపాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్. బాబా ఫకృద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనార్టీలపై అనేక హామీలు గుప్పిస్తూ బిజెపితో అంటగాగిన గత ప్రభుత్వ వ్యతిరేకంతో మైనార్టీ కి చెందిన ప్రజలు ఓట్లు వేసి గెలిపించార ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బొమ్మతో గెలిచిన అధికార పార్టీ నాయకులు మైనార్టీలకు చెందిన షాపులపై దాడులు చేయడము దుర్మార్గమైన సిగ్గుమాలిన.చర్య అనిఅన్నారు.ఆళ్లగడ్డ పట్టణంలో40 సంవత్సరాలుగా చికెన్ వ్యాపారం చేసుకుంటున్న ఏఎన్ఆర్ బ్రదర్స్ కు చెందిన షాపును అధికార పార్టీ నాయకులు చికెన్ వ్యాపారం చేసే స్థాయికి దిగజారి చిన్న చిన్న కారణాలు చూపించి మున్సిపల్ అధికారులను ఉసిగొల్పి ట్రేడింగ్ లైసెన్స్ లేదని షాపును ముపాంచాలని కుట్ర చేయడం దారుణం అని విమర్శించారు.ఆళ్లగడ్డ పట్టణంలో మైనారిటీ చెందిన షాపులపై మున్సిపల్ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రశ్నించిన వారిపై దుర్భాషలాడుతూ తనను తన హోదాను సైతం లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి పై స్పందించి ఉన్నత అధికారులు శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మైనార్టీపై జరుగుతున్న దాడులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించిన్యాయం చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలకై రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 18న సచివాలయాల ముందు ఆందోళన జయప్రదం చేయండి.

**గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వా**

**సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు.**



**బేతంచెర్ల నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్**

బేతంచర్ల మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలను ఇవ్వాలని, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో సిపిఐ కార్యాలయం నందు పట్టణ శాఖ సమావేశం పట్టణ కార్యదర్శి పి.నాగరాజు అధ్యక్షతన అధ్యక్షత నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపుగా నాలుగు నెలలు కావస్తున్నా ఆయన ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారం నిర్వహించారు. మరి మీకు ఎన్నికల్లో ప్రజలంతా సంపూర్ణ మెజార్టీ ఇచ్చారు. తెలుగుదేశం కూటమికి 164 స్థానాలు, వైసీపీకి 11 స్థానాలకే వారిని పక్కన పెట్టారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర దేశాల నుంచి లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని, ప్రజానీకమంతా నిన్ను గెలిపించుకున్నారు.మరి సూపర్ సిక్స్ ను అమలు చేస్తామని ఒక పింఛన్ మాత్రమే ఇచ్చి, ప్రచార ఆర్భాటాలు తప్ప మిగతా హామీలు అమలు చేయకపోవడం, నిత్యవసర వస్తువులు ధరలు అదుపు చేయలేకపోవడం వలన మూలిగే నక్క మీద తాటి కాయ పడే విధంగా ఉందన్నారు. విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల మీద భారం వేయడానికి సిద్ధంగా ఉన్నారని, చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్ల చొప్పున ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది. ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే. సిమెంటు, ఇసుక, ఇటుక,ఇనుము, కంకర సామాగ్రి ఖర్చులకు ఐదు



లక్షలు పెంచి, గృహ నిర్మాణం మంజూరు చేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి.కె.యం.యు) ఆధ్వర్యంలో నవంబర్ 18న సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.కనుక నవంబర్ 18 న జరిగే ఆందోళన కార్యక్రమంలోప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ సిపిఐ పట్టణ శాఖ నాయకులు ఏలియా కోదండరాముడు రమణయ్య మధురామయ్య లక్ష్మయ్య శివ విధాత రామదాస్ ధనుంజయ శంకర్ సుబ్బారావు ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మధుకిరణ్ ఎల్లకృష్ణ శ్రీకర్ దిలీప్ మధు నంది విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు బి ఓ సి ని తక్షణమే పునరుద్ధరించాలి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 .పల్లె వెలుగు న్యూస్** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు బి ఓ సి ని తక్షణమే పునరుద్ధరించాలి ఎం శంకర్ ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్ చేశారు.భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు నంద్యాల డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం ఎస్ చౌడప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని అయితే ఇంతవరకు ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఇసుక విధానం భవన నిర్మాణ కార్మికుల పాలిట శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు జీఎస్టీ మరియు ఎలాంటి నిఘగా ఉండదని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడంలోనే దీనిలోని డొల్లతనం బయటపడుతుందని ఇసుక మాఫియా దారులు యదేచ్ఛగా ఇసుకను అమ్ముకోవడానికి లైసెన్స్ ఇచ్చినట్లు ఉందని ఆయన విమర్శించారు గత ప్రభుత్వం 1 తీసుకొచ్చి జీవో నెంబర్ 17 భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ ఫలాలు అందకుండా నిర్వీర్యం చేశారని అయితే ఈ ప్రభుత్వం ఆ జీవోను తక్షణమే రద్దుచేసి బిఓసి బోర్డును పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఇసుక సరఫరా అందక భవన నిర్మాణ కార్మికులు చేతినిండా పని లేక అర్ధాకలితోఅలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భవన నిర్మాణ పనులకు సంబంధించి దాదాపు 32 రకాల చేతి పనులవారు మరియు 50 లక్షల కుటుంబాలు ఈ నిర్మాణ పనులు సక్రమంగా జరగకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఉచిత ఇ ఒక అంటూ ట్రాక్టర్ కు 6000 రూపాయలు లారీకి 37 వేల రూపాయలను వసూలు చేస్తుందని దీనితో గృహ యజమానులు ఇసుక అందక నిర్మాణ పనులు ఆపేయడం వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని గత ప్రభుత్వం తెచ్చిన 17 నెంబర్ జీవన రద్దు చేయాలని దాదాపు పెండింగ్ లో ఉన్న 42 వేల క్లైములకు సంబంధించిన నిధులు మంజూరు చేసి వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజన్ నాయకులు రఫీ కాజా మియా అన్నయ్య పఠాన్ యాకూబ్ సుబ్బయ్య ఫరూక్ నాగన్న తదితరులు పాల్గొన్నారువిప్లవ అభినందనలతో ఎం శంకర్ ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి నంద్యాల తదితరులు పాల్గొన్నారు .

# ప్లంబర్ అసోసియేషన్ కు అండగా ఉంటా



**-టిడిపి నాయకులు ఫిరోజ్**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల ప్లంబర్ అసోసియేషన్ కార్యాలయాన్ని టిడిపి నాయకులు ఫిరోజ్ ఆదివారం ప్రారంభించారు .అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ప్లంబర్ అసోసియేషన్ నాయకుల కు లేబర్ కార్డు మరియు ఐడి కార్డులు ఫిరోజ్ చేతుల మీదుగా పంపిణీ

చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి.నంద్యాలలో గ్రూపులు లేకుండా అసోసియేషన్ గా కొనసాగడానికి అసోసియేషన్ సభ్యులు కృషి చేయాలని ప్రభుత్వం తరఫున వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు .కార్యక్రమంలో ఆరవ వార్డు ఇన్చార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య అసోసియేషన్ ఉపాధ్యక్షులు గురువయ్య ఖాజా ఖాన్ కార్యదర్శి నబి నగర్ కరీముల్లా ట్రెజర్ వెంకటేశ్వర్లు యూనియన్ కమిటీ నెంబర్లు పి రహమత్ ఖాన్ ,సయ్యద్ శాంపుల్ ,మా భాష హుస్సేన్ భాష ,మన్సూర్ భాష ,మధు యూసుఫ్ ఖాన్ ,హయాత్ ఖాన్ ,ఫరూక్నగర్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి 'ప్రజాపోరు' సిపిఎం



**జూపాడుబంగ్లా నవంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ వరకు ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా పోరు నిర్వహిస్తున్నట్లు సిపిఎం సీనియర్ నాయకుడు శ్రీనివాసులు తెలిపారు.జూపాడుబంగ్లామండల కేంద్రంలోబీసీ కాలనీలోప్రజా పోరు పోస్టర్లనువిడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని ప్రభుత్వ రంగాలలో లక్షలాది పోస్టులు ఖాళీ ఉన్నా వాటిని భర్తీ చేయడం లేదని నిత్యవసర సరుకుల ధరలుఆకాశాన్ని అంటిన వాటిని అదుపు చేయడం లేదని దేశవ్యాప్తంగా మహిళలపై చిన్నారులపై దళితులపై ముస్లింలపై దాడులు హత్యలు జరుగుతున్న వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు.జెమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని వాటిని వెంటనే రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక అమలు చేయాలని కరెంటు చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపే ప్రయత్నం వెంటనే వెనక్కి తీసుకోవాలని. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అమలు చేయాలని ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రజా పోరు పేరు ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలను సమీకరించి14 మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ప్రజా పోరు కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవి, రైతులు వెంకటస్వామి, ఎర్రన్న,బి శివ, రామకృష్ణ, శివ, హరి, శ్రీకాంత్, సుదర్శనం, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరి టెట్ విజేతలను అభినందించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 . పల్లె వెలుగు న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన టెట్ ఫలితాలలో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీ రాజేశ్వరి కోచింగ్ సెంటర్ మరియు జోయా కోచింగ్ సెంటర్ లకు చెందిన అభ్యర్థులు టెట్ -ఎ , ఎస్ జి టి 136 మార్కులతో బి నారాయణమ్మ జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించగా , స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 134 మార్కులతో ఉమ్మడి కర్నూల్ జిల్లా ఫస్ట్ ర్యాంక్ పి.నిహా సాధించిందని తెలియజేశారు అలాగే 100 శాతం టెట్ అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించినందుకు వారికి అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగింది ఈ అభినందన సభకు ముఖ్యఅతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని టెట్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థినిలను అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టెట్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గినప్పటికీ నంద్యాల ప్రాంతం అభ్యర్థులు మంచిర్యాంకులు సాధించడం ఎంతో శుభ పరిణామం అన్నారు . అలాగే గ్రామీణ ప్రాంత డీఎస్సీ అభ్యర్థులకు ముస్లిం మైనార్టీలకు టెట్టు ఉచిత కోచింగ్ జోయా ఉర్దూ కోచింగ్ సెంటర్ , శ్రీ రాజేశ్వరి కోచింగ్ సెంటర్ల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వడం ద్వారా మంచిర్యాకులు సాధించారని డీఎస్సీలో కూడా ఉద్యోగాలు సాధించి మన నంద్యాల జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని ఫిరోజ్ తెలియజేశారు . ఈ కార్యక్రమంలో శ్రీ రాజేశ్వరి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ గంగాధర్ , రమేష్ , పీరా సాహెబ్ , జిలాని , శ్రీకాంత్ , మధు , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## సంగమేశ్వరంలో భక్తుల సందడి



**కొత్తపల్లి: నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** :పవిత్ర పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరంలో ఎగువ పుష్కరఘాట్లో. ఉమా మహేశ్వరాలయంలో భక్తులు సెలవుదినం ఆదివారం కావడం, అదేవిధంగా కార్తీకమాసం పూజలతో సందడి చేశారు. ముందుగా పుష్కరఘాట్ నందు కృష్ణాజలాలలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం లలితా దేవికి, శివలింగాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఉత్సవమూర్తులకు విశేష పూజలు చేసుకుని భక్తి పరవశులయ్యారు. తెలంగాణ సెక్రటేరియట్లో విధులు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారిని భారతి ఆలయాన్ని సందర్శించి లలితాదేవి అమ్మవారికి, శివలింగానికి ప్రత్యేకపూజలు చేసుకున్నారు. ఇదిఇలా ఉండగా తెలంగాణ రాష్ట్రం సోమశిల నుంచి భక్తులు సంగమేశ్వరం దర్శించాలంటే బోటునిర్వహకులకు ముడుపులు చెల్లించుకోక తప్పడం లేదు. ఒక్కో వ్యక్తి నుంచి రూ.300 వసూలు చేస్తూ భక్తులను దోచుకుంటున్నారని" భక్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పోను రాను రూ.200 వసులు చేసేవారని. ఇప్పుడు అధికంగా వసులు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని భక్తులు బాధను వ్యక్తపరస్తున్నారు.

# పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 . పల్లె వెలుగు న్యూస్** :ఈ నెల 11వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 11వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.







## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్న పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి అత్యుత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును ప్రధానం చేశారు. బ్యాంకింగ్ రంగంలో విశిష్ట సేవలు అందించి తన ఉద్యోగానికి రాజీనామా చేసి తనలాగే ఎంతోమంది విద్యార్థులను బ్యాంకింగ్ రంగంలో చూడాలన్న లక్ష్యంతో శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ ను స్థాపించిన ఆయన సుమారు 42,500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.అలాగే తాను పుట్టిన స్వగ్రామమైన సంజామల మండలం మంగపల్లి గ్రామంలో పేద ప్రజల కోసం తన తండ్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం తన తండ్రి అందించిన 10 ఎకరాల స్థలంలో ఉచితంగా ఆసుపత్రిని స్థాపించి స్థానిక ప్రజల కోసం ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారు.తన సొంత ఖర్చులతో అత్యవసర ప్రమాద స్థితిలో ఉన్న రోగుల కోసం ఉచితంగా అంబులెన్స్ను నిర్వహిస్తున్న మహోన్నతుడు. డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ఇంతటి సేవా గుణాన్ని కలిగిన వ్యక్తికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవో కాలనీ శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక బృందావనం ఆడిటోరియంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డును అందించారు. సమగ్రత, స్ఫూర్తికి చిహ్నంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత డాక్టర్ ఎ.ఎస్. వసుధా రాణి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డును ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా శ డాక్టర్ రామకృష్ణ రెడ్డి , ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, ఇంటాచ్ కన్వీనర్ ఎం.వి. శివ కుమార్ రెడ్డి, టీచర్స్ యూనియన్ కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఒంటేరి శ్రీనివాసుల రెడ్డి, స్టేట్ ఐఎంఏ ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవికృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి డాక్టర్ వసుధా రాణి మాట్లాడుతూ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని తాను అందించిన సేవలకు గుర్తుగా విశిష్టమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డును అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఎంతోమందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వివిధ బ్యాంకుల్లో స్థిరపడేలా చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలి రెడ్డి షేక్షావలి రెడ్డి, అతిథులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన బ్యాంకు ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు , స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




# ర్యాలీ సభలను జయప్రదం చేయండి




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** ):కేంద్రంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది సంకీర్ణ ప్రభుత్వం అయినా నూతన విధానాల్లో మార్పు లేదని స్పష్టంగా ప్రకటించింది. కుక్క తోక వంకర అని మరోసారి మోడీప్రభుత్వం రుజువు చేసింది ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం జనసేన ప్రభుత్వాలు రాష్ట్రంలో అదే విధానాలను అమలు చేస్తున్నాయి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నవంబర్ 26న జరిగే ర్యాలీలో సభలను జయప్రదం చేయాలని. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి యేసురత్నం ఏ నాగరాజు వి బాల వెంకట్ కోరారు.సర్వసంపదలు సృష్టించే కార్మిక వర్గం ప్రజలకు తిండి పెట్టేది రైతాంగం కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకంగా కార్పొరేట్లు పెట్టుబడిదారులకు అనుకూలం గత పది సంవత్సరాలలో కేంద్ర బీజేపీ ప్రభుత్వంకార్పొరేట్లకు 19.28 లక్షల కోట్ల రుణమాఫీ పన్ను రాయితీ ప్రోత్సాహాల పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టింది విశాఖ స్టీల్ ప్లాట్ తో సహా భారీ పరిశ్రమలు గ నులు సముద్ర తీరాన్ని కారు చౌకగా కార్పొరేట్లకు బిజెపి ప్రభుత్వం కట్టబెడుతున్నది. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం లేదా మూసివేస్తాం అనే విధానాన్ని బీజేపీ అమలు చేస్తుంది. కార్మికులకు నెలకు ఇవ్వాల్సిన 26 వేల కనీస వేతనాన్ని ఇవ్వడం లేదు గత పది సంవత్సరాల నుంచి కనీస వేతనం ఏమాత్రం పెంచలేదు. కానీ ధరలు రెట్టింపుగా పెరిగాయి సుప్రీంకోర్టు చెప్పినా స్కీం కార్మికులు అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించడం లేదు. కార్మికులు ఎంతకాలం పనిచేసిన పర్మెంటు చేయకూడదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాయి. కాంట్రాక్టు ఔట్సోర్సు ట్రైనీ గౌరవ వేతనం లాంటి పేర్లతో కార్మికులను అత్యంత దోపిడీ చేస్తున్నారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ గా కేంద్రం మార్చింది. వ్యవసాయ దేశమైన భారతదేశంలో కార్మిక వర్గం దీనిని అడ్డుకోవాలి. రైతాంగంతో కలిసి ఐక్యంగా పోరాడితేనే మన లక్ష్యం సాధించగలం. 2021 వ సంవత్సరంలో రైతాంగ చారిత్రాత్మక పోరాట ఫలితంగా మూడు రైతు నల్ల చట్టాలు రద్దు అయ్యాయి. కానీ డాక్టర్ స్వామినాథన్ సిఫార్సు ప్రకారం రైతులకు సి ౦2౦50% సూత్రాన్ని అమలు చేయడం లేదు లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉపాధి పథకానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచి ఈ సంవత్సరం ఆరు కోట్ల మంది లబ్ధిదారులు తగ్గించింది. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కార్మిక వర్గాన్ని చీల్చాలని బిజెపి ఆర్ఎస్ఎస్ నిరంతరం ప్రయత్నిస్తున్నాయి. కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడమే మన మార్గం కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎదిరించి ఈ విధానాలను ప్రకటించడం ఒక్కటే మన ముందున్న మార్గం.

## మహమ్మద్ షరీఫ్ కు క్యాబినెట్ ర్యాంకు-హర్షం వ్యక్తం చేసిన మైనార్టీలు



**పాములపాడు నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** మహమ్మద్ షరీఫ్ కు అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మైనార్టీ అఫైర్స్ క్యాబినెట్ ర్యాంకు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు రాష్ట్ర యువజన నాయకులు షేక్. మహబూబ్ బాషా ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన నాయకుడు షేక్. మహబూబ్ బాషా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విప్లవాత్మక నిర్ణయాన్ని తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని కాపాడిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్సీ మహమ్మద్ షరీఫ్ అని అన్నారు. ఇప్పటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గౌరవపదమైన సముచిత స్థానాన్ని కల్పించవలసిందిగా అక్టోబర్-22 న కోరిన నా అభ్యర్థనను అంగీకరించి, అడ్వైజర్ %ఽ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఎఫైర్స్ క్యాబినెట్ ర్యాంక్ హెూదాని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సామాజిక వర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ, కృతజ్ఞత లేఖను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన నాయకులు షేక్.మహబూబ్ బాషా మీడియాకు విడుదల చేయడం జరిగింది.

### పాణ్యం అసెంబ్లీ సమన్వయకర్తగా లక్ష్మీ నరసింహ యాదవ్ కు అదనపు బాధ్యతలు



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి లక్ష్మి నరసింహయాదవ్ కు పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఏపీసీసీ అధ్యక్షులు వై.ఎస్ షర్మిలారెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జమిలి ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరో 50 మందిని కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలుగా నియమిస్తూ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగిటి లక్ష్మి నరసింహయాదవ్ వైఎస్ షర్మిలారెడ్డి కి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంజీవ కుమార్ , పలువురు కాంగ్రెస్ నాయకులు నరసింహ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు.





# విధ్యార్థులు స్టయిఫన్డ్ తో కూడిన ఇంటర్న్షిప్ కు ఎంపిక కావడం హర్షనీయం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు తెలంగాణ రాష్ట్రంలోనీ కాన్సార్టాక్స్ యు ఎస్ ఆధారిత కంపెనీ ఆద్వర్యంలో , ప్లేస్మెంట్ డ్రైవ్ మరియు ఇంటర్న్షిప్ డ్రైవ్ డిగ్రీ పూర్తి చేసిన,డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ నియామక ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఇంటర్వ్యూ ప్రక్రియలో నంద్యాల పరిసరప్రాంతలలో గల డిగ్రీ చదివిన మరియు చదువుతున్న 60 మంది విధ్యార్థులు పాల్గొన్న ఈ ప్రక్రియలో రామకృష్ణ విద్యా సంస్థల విధ్యార్థులు 20 మంది ఉద్యోగాలు సాధించారు.కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా కళాశాల విద్యార్థులతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించినందుకు .మేము ఈ కాన్సార్టేక్ కంపెనీ ధన్యవాదాలు చెప్పుకుంటున్నాము, ఇంటర్వ్యూ ప్రక్రియలో పాల్గొని వారి ప్రతిభను కనబరిచి ఒక మంచి కంపెనీలో స్టైఫండ్ తో కూడిన ఇంటర్న్షిప్ సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూ ఉద్యోగం ఎంపిక కంటే వాటిని సమర్ధవంతంగా నిర్వహించాలని క్రమశిక్షణ తో నడుచుకుని మంచి పేరు సంపాదించాలని దిశా నిర్దేశం చేసారు.

కళాశాల ప్రిన్సిపాల్ కె.బి.వి.సుబ్బయ్య మాట్లాడుతూ నంద్యాల పరిసరాల ప్రాంతాలలోని ఎంతో మంది యువతీ,యువకులకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించడం హర్షించదగ్గ విషయమని తక్కువ సమయం వలన ఇంకా ఎందరో విద్యార్థులకు సమాచారం లేకపోవడం వలన హాజరు కాలేకపోవడం జరిగిందని అటువంటి విద్యార్థులు మన కళాశాల ప్రతి 2 నెలలకు ఒకసారి ఇటువంటి ప్లేస్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది అపుడు నిర్వహించే నియామక ప్రక్రియను సద్వినియోగ పరుచుకోవాలి అని.ఈ కార్యక్రమాలు తమ సొంత ఖర్చుతో నిర్వహిస్తున్నారు,విద్యార్థులకు ఎంతగానో సహాయం అందజేస్తున్న%శీ%దుకు మన ఛైర్మన్ డాక్టర్. రామకృష్ణ రెడ్డి , డైరెక్టర్ హేమంత్ రెడ్డి వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.అలాగే ఈ ప్లెస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నటువంటి ప్లెస్మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.ఉద్యోగ నియామక ప్రక్రియ నిర్వహించిన కాన్సార్టాక్స్ కంపెనీ ముఖ్య ప్రతినిధి సాయి మాట్లాడుతూ అన్నిదానల్లో కన్నా అన్నదానం గొప్పది అంటారు ,కానీ నా దృష్టిలో అన్నిదానల్లో కన్నా విద్యాదానం గొప్పది.ఎందుకంటే అన్నదానం చేయడం వల్ల అప్పుడు మాత్రమే కడుపునిండుతుంది . కానీ మేము ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ చేయడం వల్ల ఎందరికో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం , మేము ఈ ఉద్యోగ అవకాశాలు కల్పించడం వల్ల వాళ్లకు వచ్చే డబ్బుల వల్ల వాళ్ళతో పాటు వాళ్ళ కుటుంబం కూడా కడుపు నింపుకోగాలుగుతారు,అందుకే నా దృష్టిలో విద్యాదానం గొప్పది.అలాగే ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్న చైర్మన్ సార్ కి ధన్యవాదాలు.అలాగే మాకు ఈ కళాశాల నుంచి ఎంతో మంచి విద్యార్థులను చూసాము ముఖ్యంగా విద్యార్థులు వారి నైపుణ్యాలు మీద అధిక దృష్టి సాధించాలని, భాష మీద పట్టు సాధించాలని, ఏమైనా విషయం మీద చర్చ చేయాలనుకున్నప్పుడు స్పష్టంగా వారి అభిప్రాయాలను తెలిపే సామర్థ్య ఉన్నపుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆలోచన ఉంటుందని అన్నిటికంటే ముఖ్యంగా ఆత్మవిశ్వాసం మరియు సహనం చాల అవసరం అని నేను ఈ కళాశాలలో ఉంటే విద్యార్థులలో అది గమణించానని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అందుకు కృషి చేస్తున్న విద్యా సంస్థల ఛైర్మెన్ డాక్టర్ రామక్రిష్ణ రెడ్డి గారికిధన్యవాదములు తెలుపుతూ భవిష్యత్తులో మరెన్నో విద్యార్థులను తమ కంపెనీ కి అందిస్తారని ఆకాంక్షించారు.

ప్లేస్మెంట్ ఆఫీసర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ముందుగా తమ చదువు అవ్వగానే ఒక మంచి కంపెనీలో ఉద్యోగం ప్రతి ఒక్కరి ధ్యేయం అలాంటి వారికోసం ఈ ఉద్యోగ నియామక ప్రక్రియ జరగడం విద్యార్థుల అదృష్టం అని అందుకు ఈ కంపెనీ ను తీసుకొచ్చిన కళాశాల యాజమాన్యానికి విద్యార్థులు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ప్లేస్మెంట్స్ మరియు




ఇంటర్న్షిప్ అవకాశం అందజేస్తున్న కాన్సార్టాక్స్ కంపెనీకి ధన్యవాదాలు తెలుపుతూ .ఇప్పుడు ఇక్కడ 2020 మరియు 2021 డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్లేస్మెంట్స్ డ్రైవ్ జరగిందని, దీనికోసం వివిధ కళాశాల నుండి దాదాపు 60 మంది విద్యార్థులు వచ్చారని, మీకు అందులో మన కళాశాల 20 విధ్యార్థులు స్టయిఫన్డ్ తో కూడిన ఇంటర్న్షిప్ కు ఎంపిక కావడం హర్షించదగిన విషయం అని తెలిపారు.ఉద్యోగ నియామక ప్రక్రియ లో ఎంపిక అయినా విద్యార్థులలో కొందరు మాట్లాడుతూ తమ డిగ్రీ చివరి సంవత్సరం లోనే మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించిన కళాశాల చైర్మన్ కి,ఇందుకు సహకరించిన అధ్యాపక బృందానికి కృత్ఞతలు తెలిపారు. ఇక మీద కూడా రామక్రిష్ణ డిగ్రీ కళాశాల పేరు నిలబెట్టే విధంగా విధులు నిర్వహిస్తామని హామి ఇచ్చారు.ఉద్యోగ నియామక ప్రక్రియ లో ఎంపిక ఐనా విద్యార్థులకు అభినందించిన కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య కన్సర్తాక్ కంపెనీ ప్రతినిధులను జనాపికతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టరు హేమంత్ రెడ్డి , ప్రిన్సిపాల్ సుబ్బయ్య , శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజీ ప్లేస్మెంట్ ఆఫీసర్లు ఇంతియాజ్ అహ్మద్, సంపత్ కుమార్ పాల్గొని విజేతలను అభినందించారు.

# తుమ్మలపల్లి కళాక్షేత్రంలో.మైనారిటీ సంక్షేమ దినోత్సవం





## -ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

## -ముఖ్య అతిథులుగా హాజరుకానున్న సీఎం, డిప్యూటీ సీఎం

**విజయవాడ. నవంబర్ 10 . పల్లె వెలుగు న్యూస్** :భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం ను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.లి ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. కళాక్షేత్రంలో జరుగుతున్న వివిధ ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు.సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే మైనార్టీ సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తోపాటు ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ, వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్,గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్,మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిసందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఆయా జిల్లాల కలెక్టర్ల అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు.లి లిప్రజలందరూ భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్, వక్ఫ్ బోర్డు సీఈవో, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి, మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య అధికార యంత్రాంగంతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ దినోత్సవం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.



# మంత్రి కొల్లు రవీంద్రతో భేటీ అయిన ఇరిగెల



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆదివారం మంత్రి కొల్లు రవీంద్రను విజయవాడ క్యాంప్ ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు తదితర అంశాల గురించి చర్చించారు. అలాగే సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహెూబిలం నరసింహస్వామి దర్శించుకోవాల్సిందిగా ప్రత్యేకంగా మంత్రి కొల్లు రవీంద్రను ఆయన ఆహ్వానించారు

# గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను గాలికి వదిలేసింది

## .జిల్లాలో విద్యా రంగం బలోపేతానికి తన వంతు కృషి చేస్తా..

## ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్** హీరో....విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని టౌన్ మోడల్ హై స్కూల్ లో జిల్లా ప్రధానోపాధ్యాయు సంఘం ఆధ్వర్యంలో 2024 సంవత్సరం లో పదవి విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసిందని , నాడు నేడు పేరుతో పాఠశాలల్లో గోడలకు రంగులు వేయించిందే తప్ప నాణ్యమైన విద్యను అందించలేదని ఆరోపించారు.. వెనుకబడిన కర్నూలు జిల్లాలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్న ఆయన ,

జిల్లాలో కరువు, వలసల కారణంగా అనేక మంది పిల్లలు చదువుకు దూరమవుతున్నారని, అలాంటి ప్రాంతాల్లో చదువు పై అవగాహన తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.. ఇక జిల్లాలోని ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి ఉత్తీర్ణతను పెంచాలని, అందుకు అవసరమైన ప్రత్యేక మెటీరియల్ బుక్కులను తన ఎం.పి నిధులతో జిల్లాల్లోని అన్ని పాఠశాలల్లో అందజేస్తానన్న ఎం.పి నాగరాజు..విశ్రాంత ఉపాధ్యాయులు రిటైర్డ్ అనంతరం తమ సేవలను అందించాలని కోరారు.. కార్యక్రమంలో భాగంగా పత్తికొండ కు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాడు హనుమంత నాయుడు రచించిన విద్యార్థి శతకం పుస్తకాన్ని ఎం.పి నాగరాజు ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్, ఉప విద్యాశాఖ అధికారి హనుమంత రావు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు పాల్గొన్నారు..



# నంద్యాల ప్లంబర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన





## ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల స్థానిక నబీనగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ది నంద్యాల ప్లంబర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది .అనంతరం ప్లంబర్స్ అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డు మరియు ప్రభుత్వం నుంచి వచ్చిన లేబర్ కార్డులను ఇవ్వడం జరిగింది.



# శ్రీశైలంలో సిబ్బంది వసతి గృహాల నిర్మాణపు పనులు తనిఖీ



**శ్రీశైలం. నవంబర్ 10 .పల్లె వెలుగు న్యూస్** శ్రీశైలం లోసిబ్బంది వసతి గృహాల నిర్మాణ పనుల పరిశీలన


శ్రీశైలం ప్రాజెక్టుకాలనీలో దేవస్థానం నిర్మించిన సిబ్బంది వసతి గృహాల నిర్మాణపు పనులను ఆదివారం ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి ఈ. చంద్రశేఖరరెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంఛార్జి కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ నిర్మాణానికి సంబంధించిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.సిబ్బంది వసతిగృహాలకు మంచినీటి సరఫరాకై నిర్మాణంలో ఉన్న నీటిసంపుల పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా వాటికి అవసరమైన మోటార్లను కూడా ఏర్పాటు చేసే పనులను కూడా చేపట్టాలన్నారు.విద్యుత్ సరఫరాకు సంబంధించి హెచ్. టి. యార్డు పనులను వెంటనే ప్రారంభించాలన్నారు.ముఖ్యంగా వసతిగృహాల వద్ద సీ. సీరోడ్లు మరియు మురుగునీటి వ్యవస్థ సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే పనివారి సంఖ్యను మరింతగా పెంచి నిర్మాణాన్ని పూర్తి చేయాలని గుత్తేదారుడిని ఆదేశించారు. పనుల నాణ్యతలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రాబోవు ఫిబ్రవరి మాసం చివరి వారానికంతా అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. కాగా మొత్తం 3 నమూనాలలో అనగా 1- బి.హెచ్. కె. స్మాల్, 1 బి.హెచ్. కె. బిగ్ మరియు 2

బి.హెచ్.కె బిగ్ పేర్లతో వీటిని దేవస్థానం నిర్మించింది. 1 %-% బి.హెచ్.కె స్మాల్ నందు 108 గృహాలు, 1- బి. హెచ్. కె. బిగ్ నందు 108 గృహాలు, 2 బిహెచ్ కె బిగ్ నందు 81 గృహాలుగా మొత్తం 297 గృహాలు నిర్మించబడ్డాయి.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం.నరసింహారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు (ఐ /సి) పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి. సుబ్బారెడ్డి, సహాయ ఇంజనీర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# శాశ్వత అన్న పథకానికి విరాళం



**శ్రీశైలం నవంబర్ టెన్ .పల్లె వెలుగు న్యూస్**)10.11.2024శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను శ్రీ పసుపులేటి నాగరాజు, గుంటూరు వారు అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్**)దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) (10.11.2024) శ్రీ వెంపరాల వెంకట లక్ష్మీశ్రీనివాసమూర్తి, శ్రీవాగ్దేవి కళాపీఠం, విశాఖపట్నం వారిచే దక్షయజ్ఞం పై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతోంది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ లాస్య కూచిపూడి నాట్యాలయం, తెనాలి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో గణపతి తాళం, శివపాద మంజీరనాదం, విఘ్నరాజం భజే,

శివతాండవం, భో... శంభో తదితర గీతాలకు లక్ష్మీ కార్తీక, నిత్యసంతోషిణి, మనస్విని, దేవహంసిక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య

సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



# ఓటరు నమోదు శిబిరాలకు 284 దరఖాస్తులు



**ముగిసిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు**

**నగరపాలక కమిషనర్, ఆర్వో ఎస్.రవీంద్ర బాబు**

**కర్నూలుపల్లె పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**కర్నూలు నియోజకవర్గంలోని 258 పోలింగ్ కేంద్రాల వద్ద శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలకు 284 దరఖాస్తులు వచ్చినట్లు నగరపాలక కమిషనర్, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం కెవిఆర్ కళాశాల, మున్సిపల్ ప్రైమరీ స్కూల్, మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్, రోజ స్ట్రీట్ ప్రకాశ్ నగర్ మున్సిపల్ హైస్కూల్, నరసింహా రెడ్డి నగర్, కప్పల్ నగర్, లేబర్ కాలనీ, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను కమిషనర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 258 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు ఏర్పాటు చేయగా, కొత్త ఓటు నమోదుకు సంబంధించి (ఫాం-6) 73, చనిపోయిన, మరో పోలింగ్ కేంద్రానికి ఓటు మార్పు వంటి కారణాలతో ఓటు తొలగింపునకు సంబంధించి (ఫాం-7) 62, పేరు, చిరునామా తదితర వివరాల మార్పునకు సంబంధించి (ఫాం-8) 149 దరఖాస్తులు వచ్చాయన్నారు.



కొత్త ఓటు నమోదు, వివరాల మార్పు, తొలగింపునకు వంటి సేవలకు ఈ నెల 28వ తేదీ వరకు గడువు ఉందని, ఎన్నికల సంఘం వెబ్సైట్ లేదా స్థానిక బిఎల్వోల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో ఏఆర్వో, తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యూ.ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో

**మైనారిటీ సంక్షేమ దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ముఖ్య అతిథులుగా హాజరుకానున్న సీఎం, డిప్యూటీ సీఎం**

**విజయవాడ నవంబర్10పల్లె వెలుగు న్యూస్** భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం ను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు లి లివిజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. కళాక్షేత్రంలో జరుగుతున్న వివిధ ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు. సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే మైనార్టీ సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తోపాటు ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ, వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్, గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి

కొల్లు రవీంద్ర, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్,మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిసందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఆయా జిల్లాల కలెక్టర్ల అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ప్రజలందరూ



భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్, వక్ఫ్ బోర్డు సీఈవో, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి, మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య అధికార యంత్రాంగంతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ దినోత్సవం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

## తెలుగుదేశంపార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు గుర్తింపు మరియు భరోసా - సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో......**రాష్ట్ర మంత్రివర్యులు టి.జి.భరత్ ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ నాయకులు కౌశిక్ ఆధ్వర్యంలొ నగరంలోని ఎన్.ఆర్.పేట నందు నిర్వహించిన తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , కర్నూలు పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ , తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వర రావు యాదవ్ ముఖ్యులుగా హాజరుకావడమైనది.





ఈ సంధర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు కీ,శే,, నందమూరి తారకరామారావు తరువాత మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు తీసుకు వెళుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని, ఇప్పటికి 70 లక్షల సభ్యత్వంతో బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. ప్రతి కార్యకర్త చెల్లించిన సభ్యత్వ రుసుము మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా మన యువ నేత నారా లోకేష్ గారు సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని, చనిపోయిన ప్రతి ఒక్కరికి గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ చెల్లించేవారు అయితే దానిని 5,00,000గా పెంచడం ఒక భరోసాగా చెప్పవచ్చు అంతేకాక మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు తక్షణ సహాయం కూడా అందిస్తున్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం ప్రజల ఆశీర్వదం వల్ల టి.జి భరత్ ఎం.ఎల్.ఏ గా ఎన్నికై రాష్ట్ర మంత్రివర్యులు అయ్యారని, తనను గెలిపించిన ప్రజల కొసం టి.జి భరత్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ అను నిత్యం ప్రజల కొసం పాటుపడుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనె ధ్యేయంగా టి.జి.భరత్ కృషి చేస్తున్నారని అన్నారు.

# రామాపురంలో సభ్యత నమోదు కార్యక్రమం

**కడప ప్రతినిధి నవంబర్ 10 .పల్లె వెలుగు న్యూస్**

రాష్ట్ర మంత్రిరాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, అలాగే లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం లోని , హసనాపురం, గ్రామంలో బూత్ నెంబర్ 65: లో సభ్యత్వం నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వాలు నమోదు చేసుకున్నారువారికి సభ్యత్వం నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను, వారికి వివరించారు

ఈ కార్యక్రమంలో గ్రామ, నాయకులు హరినాథ్ రెడ్డి సమక్షంలో ,

రాయచోటి నియోజకవర్గం ఐ టి డి పి ఛాంపియన్ నాగభూషణ్ రెడ్డి ,మరియు గణేష్ పాల్గొని సభ్యత్వా నమోదు చేశారు



# శ్రీశైల దేవస్థానం లో ఘనంగా కార్తీకమాసోత్సవాలు





**శ్రీశైలం. నవంబర్ 10 . .పల్లె వెలుగు న్యూస్** ):శ్రీశైల దేవస్థానం లో కార్తీకమాసోత్సవాలు

కార్తీకమాసంలో రెండవ ఆదివారమైన భక్తులు వేకువజాము నుండే ఆలయాన్ని సందర్శిస్తున్నారు.కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధికసంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

దర్శనం ఏర్పాట్లు వేకువజామున గం.3.00లకు ఆలయద్వారాలు తెరచి, ప్రాతఃకాల పూజల అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంకాలం గం. 4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగుతాయి.

రెండు విడతలుగా ఆర్జిత రుద్రహోమం, మృత్యుంజయహోమాలు జరిపించబడుతాయి.అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది.అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినది.

ఇక కార్తికమాస సాధారణ రోజులలో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడవిడతలుగా

సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది.


సిబ్బందికి ప్రత్యేక విధులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.
















# శ్రీశైల దేవస్థానంలో పల్లకీ ఉత్సవం

**శ్రీశైలం. నవంబర్ 10 . .పల్లె వెలుగు న్యూస్** శ్రీశైల దేవస్థానం పల్లకీ ఉత్సవం


లోకకల్యాణంకోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది..

అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.




# అనపర్తి లో రెడ్ల సంఘ ఆధ్వర్యంలో వనభోజనం




**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 10 .పల్లె వెలుగు న్యూస్**

అనపర్తి లోని కోస్తాంధ్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు కర్రి త్రినాధ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మాజీ కాటన్ బోర్డు డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి ప్రముఖులు

మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి .

పల్నాడు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి


అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అనపర్తి లోని కోస్తాంధ్రెడ్ల సంఘం ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని కర్రీ త్రినాధ్ రెడ్డి ఈ కార్యక్రమం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేయరు అలాగే కేంద్ర కాటన్ మాజీ బోర్డు డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో తన భుజస్కంధాల పైన వేసుకొని వనభోజన కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేయాలని ఒక కుటుంబమంతా కలవడం మంచి సాంప్రదాయమని వారన్నారు ఈ సందర్భంగా చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు

# ఉన్మాదులను వదిలేయాలా?

పాండవుల తరఫున దుర్యోధనుడి వద్దకు రాయబారిగా వచ్చిన శ్రీకృష్ణుడు ధర్మరాజును దృష్టిలో పెట్టుకొని చేసిన హెచ్చరిక ఇది! సౌమ్యుడుగా కనిపించే ధర్మరాజుకు ఆగ్రహం వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయో దుర్యోధనుడిని హెచ్చరించడమే దీని సారాంశం. మహాభారతం నుంచి వర్తమానంలోకి వస్తే, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆగ్రహం తెప్పించిన సోషల్ మీడియా ఉన్మాదులు ఫలితాన్ని అనుభవిస్తున్నారు. తాజా ఎన్నికల్లో అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాలుగు నెలలపాటు మెతకగానే ఉన్నారు. దీంతో కూటమి ప్రభుత్వం తమను ఏమీ చేయలేదని భావించిన వైసీపీ మద్దతుదారులైన సోషల్ మీడియా ఉన్మాదులు కలుగుల్లో నుంచి బయటకు వచ్చి రెచ్చిపోయారు. నాగరిక సమాజం ఏ మాత్రం ఆమోదించని భాషతో కూటమికి చెందిన ముఖ్యుల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడం మొదలుపెట్టారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ మొదలైన వారి ఇళ్లలోని మహిళలను దారుణంగా కించపరిచారు. అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీంతో ముఖ్యమంత్రి మెతక వైఖరిపై తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు రగిలిపోయారు. ఈ నేపథ్యంలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురంలో మాట్లాడుతూ, పోలీసుల పనితీరును విమర్శించడంతోపాటు హోం శాఖను తాను చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. దీంతో సోషల్ మీడియాలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించే విశ్లేషకులు కూటమిలో కుంపట్లు అంటూ విశ్లేషణలు మొదలు పెట్టారు. ఈ విశ్లేషణలు కొనసాగుతున్న దశలోనే సరస్వతి సిమెంట్ కంపెనీలో తన పేరిట, తన భార్య పేరిట ఉన్న షేర్లను తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల అక్రమంగా బదలాయించుకున్నారని ఎన్సీఎల్టీలో జగన్మోహన్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీంతో రాజశేఖర రెడ్డి కుటుంబంలో విబేధాలు రచ్చకెక్కాయి. ఈ విబేధాలకు చంద్రబాబు కారకుడు అంటూ విశ్లేషకులతోపాటు సోషల్ మీడియా ఉన్మాదులు వీడియోలు, పోస్టులు పెట్టారు. ఒకవైపు పవన్ కల్యాణ్ తన ఆవేదనను వ్యక్తం చేయడం, మరోవైపు సోషల్ మీడియా ఉన్మాదుల దాడి తీవ్రమవడంతో అదను కోసం వేచివున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మేల్కొన్నారు. తానేమిటో రుజువు చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని భావించారు. పోలీసు ఉన్నతాధికారులను పిలిపించుకొని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. అంతే, జగన్మోహన్‌రెడ్డి కూడా తన పాలనలో ఏం చేసిందీ మరచిపోయి నీతి వ్యాఖ్యలు వల్లెవేయాల్సిన పరిస్థితి! ప్రజాస్వామ్యంలో ప్రశ్నించకూడదా? అని ఆయన వాపోయారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంపీ అని కూడా చూడకుండా రఘురామకృష్ణ రాజును చిత్రహింసలు పెట్టించడమే కాకుండా ఏబీఎన్, టీవీ5 చానళ్లకు చెందిన బాధ్యులపై ఏకంగా దేశద్రోహం కేసులు పెట్టించిన విషయం మరిచారు.

ఏ విషయంలోనైనా ఆచితూచి వ్యవహరించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నైజం. 'ఇనుమును కూడా నానబెడతారు' అని ఆయనపై ఛలోక్తులు వినిపిస్తుంటాయి. అయితే చంద్రబాబు అందరూ అనుకున్నంత మెతక కాదు. అలా కనిపిస్తారంతే! సమయం కోసం వేచిచూస్తారు. ఒక వ్యూహం ప్రకారం అడుగులు వేస్తారు. దీంతో ఆయనది మెతక వైఖరి అని అందరూ భావిస్తారు. అన్ని సమయాలలో ఆయన మెతక వైఖరితో ఉండరు. ఇప్పుడు తాజా పరిణామాల విషయానికి వద్దాం. సోషల్ మీడియా ఉన్మాదులు తన ఉచ్చులో చిక్కే వరకు ఆయన ఓపిక పట్టారు. తెలుగు తమ్ముళ్లు బుసకొడుతున్నా చంద్రబాబు రెచ్చిపోలేదు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను కూటమిలో చిచ్చుగా అభివర్ణించే ప్రయత్నం చేసిన వైసీపీ అనుకూల విశ్లేషకుల దిమ్మ తిరిగేలా పావులు కదిపారు. వైసీపీ అనుకూల విశ్లేషకులు ఒక్కసారిగా రెచ్చిపోయి దాడి చేయడం, అదే సమయంలో పవన్ కల్యాణ్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకోవడాన్ని చంద్రబాబు తనకు అనుకూలంగా మలచుకున్నారు. అంతే, రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా ఉన్మాదుల కోసం వేట మొదలైంది. నిజానికి చంద్రబాబు సంయమనం ప్రదర్శించి ఉండకపోతే ఉన్మాద మూకకు ఇంత త్వరగా చెక్ పెట్టే పరిస్థితి వచ్చేది కాదు. గతంలో జగన్ అధికారంలో ఉన్నప్పుడు అడపా దడపా ఎవరైనా పోస్టులు పెట్టినా తెల్లవారేసరికి వారి ఇంటి ముందు పోలీసులు ప్రత్యక్షమయ్యే వారు. ఎల్జీ పాలిమర్స్ ఉదంతంపై పోస్టును ఫార్వర్డ్ చేసిన రంగనాయకమ్మ అనే సీనియర్ సిటిజన్‌కు ఎదురైన అనుభవాన్ని ఎలా మరచిపోగలం! జగన్‌రెడ్డి అండ చూసుకొని వైసీపీ సోషల్ మీడియా ఉన్మాదులు రెచ్చిపోయారు. నీచమైన భాషను వాడారు. రాజకీయాలతో సంబంధం లేని ఇళ్లలోని ఆడవాళ్లను కూడా దారుణంగా దూషించారు. అయినప్పటికీ అప్పట్లో కూటమి నాయకులు నిస్సహాయంగా ఉండిపోవాల్సిన పరిస్థితి. ప్రభుత్వం మారిన తర్వాత సోషల్ మీడియా ఉన్మాదులు కొద్ది రోజుల పాటు గమ్మునున్నారు. గతంలో చేసిన ఘోరాలను కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇక తమకు ఏమీ కాదని, చంద్రబాబు వల్ల తమకు ప్రమాదం లేదనీ భావించారు. ఈ ప్రభుత్వం తమను ఏమీ చేయదన్న ధీమాతో మరింత రెచ్చిపోవడం మొదలెట్టారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సందడి



**మహానంది నవంబర్ 10 .పల్లె వెలుగు న్యూస** మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక ఆదివారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు. స్థానిక కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహానందీశ్వర స్వామివారికి అభిషేకం, శ్రీ కామేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. నంది స్తూపం, నాగుల కట్ట, ధ్వజస్తంభం, ఆలయ ప్రాంగణాల్లో భక్తిశ్రద్ధలతో భక్తులు కార్తీక దీపాలు తొలగించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ వై. మధు, దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# ట్రంప్ గెలుపు సూచిస్తున్నదేమిటి?

మరో శక్తిమంతమైన నాయకుడు ఎన్నికయ్యాడు. ప్రపంచంలో అతి పురాతన ప్రజాస్వామిక వ్యవస్థ అయిన అమెరికాలో దేశాధ్యక్ష పదవీ ఎన్నికలో డోనాల్డ్ ట్రంప్ కచ్చితమైన, చరిత్రాత్మక విజయం సాధించారు. అమెరికాలో ఎన్నికల ప్రక్రియ న్యాయబద్ధతను ఎవరూ ప్రశ్నించరు, ప్రశ్నించలేరు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయిన డోనాల్డ్ ట్రంప్‌కు నియోజక గణం (ఎలెక్టోరల్ కాలేజీ) ఓట్లు 295 లభించగా ఆయన ప్రత్యర్థి, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌కు 226 మాత్రమే దక్కాయి. ప్రజల ఓట్లు సైతం అత్యధికంగా ట్రంప్‌కే లభించాయి. ఆయనకు 72.5 మిలియన్ ఓట్లు లభించగా కమలా హారిస్‌కు 68.15 మిలియన్ ఓట్లు దక్కాయి. 2024 ఎన్నికల విజయాలతో రిపబ్లికన్ పార్టీ ప్రాబల్యం మరింతగా పెరిగింది. అమెరికా కాంగ్రెస్ ఎగువ సభ సెనేట్‌లో ఇప్పుడు తిరుగులేని మెజారిటీని రిపబ్లికన్ పార్టీ సాధించుకున్నది. అలాగే దిగువ సభ ప్రతినిధుల సభ కూడా రిపబ్లికన్‌ల నియంత్రణలోనే కొనసాగే అవకాశమున్నది. ఏ ప్రమాణం ప్రకారం చూసినా డోనాల్డ్ ట్రంప్‌కు, రిపబ్లికన్ పార్టీకి సమగ్ర, ఘనమైన విజయం లభించింది.

నవంబర్ 5కు ముందు కొన్ని నెలల నుంచి రోజువారీగా జరిగిన ఓటర్ల సర్వేలు, అధ్యక్ష ఎన్నికల అంతిమ ఫలితాన్ని అంచనా వేయడంలో ఘోరంగా విఫలమయ్యాయి. డోనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య తీవ్ర పోటీ ఉన్నదని, ఇరువురూ సమ ఉజ్జీలుగా ఉన్నారని, ఎవరు గెలుస్తారనేది కచ్చితంగా చెప్పలేమని సర్వేలు పదేపదే పేర్కొన్నాయి. అయితే అది శుద్ధ పొరపాటు అని రుజువయింది. అలాగే 'స్వింగ్' స్టేట్స్‌గా సుప్రసిద్ధమైన ఏడు రాష్ట్రాలలో ఓటర్ల మొగ్గు ఒకే వైపు%–%ట్రంప్‌కు అనుకూలంగా ఉన్నది. ఆ ఏడు 'స్వింగ్' రాష్ట్రాలలో ట్రంప్, కమలా హారిస్‌కు లభించిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి (రాష్ట్రం పేరు తరువాత ఉన్న అంకెల్లో మొదటిది ట్రంప్‌కు, రెండవది కమలాహారిస్‌కు లభించిన ఓట్లు) : అరిజోనా%–% 1,303,793, 1,167,898బీ జార్జియా%–%2,654,306, 2,538,986బీ మిషిగన్%–%2,799,713, 2,715,684బీ నేవడా%–%688,179, 647,247బీ నార్త్ కరోలినా%–%2,876,141, 2,685,451బీ పెన్సిల్వేనియా%–%3,473,325, 3,339,559బీ విస్కాన్సిన్%–%1,697,237, 1,668,757. నువ్వా నేనా అన్న రీతిలో సంభవించిన పోటీలో ఓట్ల లభ్యతలోని స్వల్ప వ్యత్యాసాలు బలమైనవి, సార్థకమైనవి.

అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా రూపొందించుకుందాం అన్న నినాదంతో డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారం చేశారు. అయితే ప్రచార పర్వంలో ఆయన ప్రసంగాలు స్త్రీలను కించపరిచేవిగాను, జాత్యహంకారాన్ని రెచ్చగొట్టేవిగాను, ప్రజలలో విభేదాలు, చీలికలు సృష్టించేవిగాను, ప్రత్యర్థులను అమితంగా దుర్భాషలాడినవిగా ఉన్నాయని అమెరికా అధ్యక్ష ఎన్నికల ఘటనలు, ప్రచార వైనాల స్వతంత్ర పరిశీలకులు, నిష్పాక్షిక మీడియా ప్రతినిధులు అంగీకరించారు. అయితే అమెరికా ప్రజలలో అత్యధికులు ట్రంప్ ప్రచార తీరుతెన్నులను ఏ మాత్రం పట్టించుకోనేలేదు. వలసలు (ఇమిగ్రేషన్), ద్రవ్యోల్బణం (ఇన్‌ఫ్లేషన్), పెచ్చరిల్లిన నేరాలు (క్రైమ్స్) ఇత్యాది అంశాలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చారు. ఆ సమస్యల నుంచి ఎవరు తమను బయటపడవేయగలరని మాత్రమే వారు ప్రధానంగా ఆలోచించారు.

ద్రవ్యోల్బణాన్ని మినహాయిస్తే మిగతా రెండు మనం 'బతుకుతెరువు' అంశాలుగా పరిగణించేవి కావు. వాటిని మంచి జీవితాన్ని నిర్మించుకోవడంలో సాఫల్య వైఫల్యాలకు సంబంధించినవిగా అభివర్ణించవచ్చు. అమెరికాకు వలస వస్తున్న వారు 'మనలాంటి వారు కారు' అన్నది రిపబ్లికన్ల అభిప్రాయం. ఈ పరాయివారు శ్వేత జాతీయులైన అమెరికన్ క్రైస్తవ పౌరులను ముంచెత్తుతున్నారని, ఫలితంగా అమెరికా ప్రజలు అనేక ఆర్థిక ఇక్కట్లకు లోనవుతున్నారని అంటూ వలసకారులకు వ్యతిరేకంగా రిపబ్లికన్లు ముమ్మర ప్రచారం చేశారు. దశాబ్దాల క్రితం అమెరికాకు వలస వెళ్లినవారు (ప్రధానంగా లాటినో ఓటర్లు) సైతం కొత్త వలసకారుల నుంచి తమ మనుగడకు తీవ్ర ముప్పు వాటిల్లనున్నదని గట్టిగా భావిస్తున్నారు.

సరే ద్రవ్యోల్బణం ప్రతి దేశంలోనూ ప్రతి ఒక్కరికీ సమస్యలు సృష్టిస్తోంది. అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని 2.4 శాతానికి కట్టడి చేశారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధాన వడ్డీ రేటును తగ్గించడానికి సిద్ధంగా ఉన్నది (ద్రవ్యోల్బణం తక్కువగా ఉందనేందుకు ఇదొక సూచన). అయినప్పటికీ ద్రవ్యోల్బణంను రిపబ్లికన్ పార్టీ ఒక ప్రచార అస్త్రంగా చేసుకున్నది. అనేక దేశాలలో మాదిరిగానే అమెరికాలోను నేరాలు బాగా పెరిగిపోయాయి. జనాభా పెరుగుదల, పట్టణీకరణ, మాదక ద్రవ్యాలే నేరాల పెరుగుదలకు ప్రధాన కారణాలు. ఏ ప్రజాస్వామ్య దేశంలో అయినా ప్రతిపక్షాలు నేరాల పెరుగుదలను ఒక రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకోవడం కద్దు.

